ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 18.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజ్యసభలో పదవీకాలం ముగించుకున్న 20 రాష్ట్రాలకు చెందిన 59 మంది సభ్యులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విలువైన సేవలు అందించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు.
2. దేశంలో 33 వేల 660 కోట్ల రూపాయల ఖర్చుతో 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసేందుకు భారత ఔద్యోగిక్ వికాస్ యోజన పథకాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించింది.
3. ఆహార భద్రత, రైతుల ఆదాయం పెంచడం, పోషకాహారం అందించడం అనే లక్ష్యాలతో వ్యవసాయ మంత్రిత్వ శాఖ పని చేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి శివ రాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు.
4. ఆర్లియన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో మన దేశానికి చెందిన ఆయూష్ శెట్టి పురుషుల సింగిల్స్ లో 16వ రౌండ్ కి చేరుకున్నారు.

----------------------------

**EVE. RAJYA SABHA – FAREWELL**

రాజ్యసభలో ఈ రోజు 9 మంది మహిళా సభ్యులతో సహా 20 రాష్ట్రాలకు చెందిన 59 మంది సభ్యులకు వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి వారు అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. రాజకీయాల్లో ఎప్పుడూ ముగింపు ఉండదని, దేశానికి వారి అనుభవం సహకారం ఎల్లప్పుడూ సందర్భోచితంగా, విలువైనదిగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పదవీ విరమణ చేస్తున్న సభ్యులు సభకు అపారమైన సేవలందించారని ప్రధానమంత్రి కొనియాడారు.

## S/B - PM MODI

ప్రతి రెండేళ్లకోసారి ఈ సభలో సభ్యులు ఉద్వేగభరితమైన క్షణాల్లో మునిగిపోయే సందర్భం ఇదని ప్రధాని మోదీ అన్నారు. ఇటువంటి సందర్భం వచ్చినప్పుడు, ఒక ప్రత్యేక ఉద్దేశంతో ముందుకు సాగుతున్న సహచరుల పట్ల గౌరవం వ్యక్తమవుతుందని ఆయన చెప్పారు. సభలో చర్చించిన అనేక అంశాలపై ప్రతి ఒక్కరూ విశేషమైన కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. కొన్ని చేదు, మరికొన్ని తీపి అనుభవాలు ఉన్నప్పటికీ, ఇలాంటి సందర్భం వచ్చినప్పుడు సభ్యులు పార్టీలకు అతీతంగా వ్యవహరించడం అందరిలో ఒకే రకమైన భావన కలగడం సహజమని ఆయన అన్నారు. ఈ సభ తనంతట తానుగా ఒక సార్వత్రిక విశ్వవిద్యాలయమని, జాతీయ జీవితంలోని అనేక సూక్ష్మ కోణాలను నేర్చుకుని సుసంపన్నం కావడానికి ఇది ఒక అవకాశం కల్పిస్తుందని ప్రధాని మోదీ చెప్పారు. పదవీ విరమణ చేస్తున్న డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ గురించి ప్రస్తావిస్తూ, ఈ సభలో సుదీర్ఘకాలం తన బాధ్యతలను నిర్వర్తించే అవకాశం ఆయనకు లభించిందని మోదీ అన్నారు. సభా కార్యకలాపాలను నిర్వహించేటప్పుడు హరివంశ్ ఎల్లప్పుడూ అందరి విశ్వాసాన్ని పొందేందుకు ప్రయత్నించారని ప్రధాని తెలిపారు. హెచ్.డి. దేవెగౌడ, మల్లికార్జున ఖర్గే, శరద్ పవార్‌లను కూడా ప్రస్తావిస్తూ, సభకు వారు అందించిన విలువైన సహకారాన్ని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. కొత్త పార్లమెంటు సభ్యులు వీరి నుండి అంకితభావంతో సభకు ఎలా రావాలి, సాధ్యమైనంత ఎక్కువగా ఎలా సహకరించాలి సమాజం ఇచ్చిన బాధ్యతలకు పూర్తి కట్టుబడి ఎలా ఉండాలి అనే విషయాలను నేర్చుకోవాలని ఆయన సూచించారు.

అంతకుముందు, సభను ఉద్దేశించి సభాపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ, సభ్యుల పదవీ విరమణను ముగింపుగా చూడకూడదని, కొత్త బాధ్యతలు ప్రజా పాత్రల ప్రారంభంగా చూడాలని సభాపతి అన్నారు. రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న ఎంపీలకు వీడ్కోలు పలుకుతూ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఉండేవారు దేశ సేవ పట్ల ఉన్న అభిలాషతో ఎప్పుడూ అలసిపోరని పేర్కొన్నారు.

వైఎస్ఆర్సీపీ ఎంపీ అయోధ్య రామిరెడ్డి తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు డెరెక్ ఓబ్రియన్

డిఎంకె సభ్యుడు తిరుచ్చి శివ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సంజయ్ సింగ్ బిజెడి సభ్యుడు సాస్మిత్ పాత్రా మాట్లాడారు. వీడ్కోలు అనంతరం రాజ్యసభ సోమవారం ఉదయం 11 గంటల వరకు వాయిదా పడింది.

**NSD**

-------------------------------

**CABINET-BRIEFING**

33 వేల 660 కోట్ల రూపాయల కేటాయింపుతో 100 ప్లగ్-అండ్-ప్లే పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేసేందుకు భారత్ పారిశ్రామిక వికాస్ యోజన (భవ్యా)కు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం న్యూఢిల్లీలో మీడియాకు వివరాలను వెల్లడిస్తూ, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ పథకం ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, ఉత్పాదక సామర్థ్యాన్ని వెలికితీయడం దేశ అభివృద్ధి ప్రస్థానాన్ని ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా సృష్టిస్తున్నట్లు చెప్పారు.

**S/B – ASHWINI VAISHNAV**

100 నుండి 1000 ఎకరాల విస్తీర్ణంలో ఉండే పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. రైతు సంక్షేమాన్ని బలోపేతం చేయడం ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా, 2023-24 పత్తి సీజన్ కోసం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 1,718 కోట్ల రూపాయలకు పైగా కనీస మద్దతు ధర (MSP) నిధులను కేబినెట్ ఆమోదించింది.

**NSD**

-------------------------------

**EVE LS - DEMAND OF GRANT AGRICULTURE**

ఆహార భద్రత ఉండేలా చూడడం, రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రజలకు పోషకాహారాన్ని అందించడం అనే లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. 2026-27 సంవత్సరానికి వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ నియంత్రణలోని డిమాండ్ల గ్రాంట్ల పై లోక్‌సభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. 2013-14లో కేవలం 21 వేల 933 కోట్ల రూపాయలుగా ఉన్న

వ్యవసాయ బడ్జెట్ ఇప్పుడు లక్షా 30 వేల కోట్ల రూపాయలకు పైగా పెరిగిందని ఆయన చెప్పారు.  వ్యవసాయోత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ప్రస్తుతం ఆహార ధాన్యాలు ఉద్యానవన రంగం రెండింటిలోనూ రికార్డు స్థాయిలో ఉత్పత్తి జరుగుతోందని ఆయన తెలిపారు. 2014-15లో 265 మిలియన్ టన్నులుగా ఉన్న ఆహార ధాన్యాల ఉత్పత్తి 357 మిలియన్ టన్నులకు పెరిగిందని ఆయన సభకు వివరించారు. అదేవిధంగా ఉద్యానవన రంగంలో ఉత్పత్తి 277 మిలియన్ టన్నుల నుండి 370 మిలియన్ టన్నులకు పెరిగిందని, వరి, గోధుమ, మొక్కజొన్న, వేరుశనగ సోయాబీన్ ఉత్పత్తిలో కూడా రికార్డు స్థాయి వృద్ధి నమోదైందని ఆయన చెప్పారు.

వరి ఉత్పత్తిలో దేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలిచిందని చౌహాన్ వెల్లడించారు. అంతకుముందు చర్చను ప్రారంభిస్తూ కాంగ్రెస్‌కు చెందిన అమ్రీందర్ సింగ్ రాజా వారింగ్ మాట్లాడుతూ, దేశంలోని రైతులు కేవలం ఆహార ధాన్యాల ఉత్పత్తిదారులు మాత్రమే కాదని, దేశ ఆర్థిక వ్యవస్థకు ఆహార భద్రతకు బలమైన పునాది అని అన్నారు. రైతులకు గ్యారెంటీతో కూడిన కనీస మద్దతు ధరను (MSP) ప్రభుత్వం నిర్ధారించాలని ఆయన కోరారు. బిజెపికి చెందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయం దేశ సాంస్కృతిక గుర్తింపు స్థిరత్వమని అన్నారు.

**NSD**

-------------------------------

**PARL- EXTERNAL AFFAIRS MEETING**

విదేశీ వ్యవహారాల పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశం పార్లమెంటు భవన సముదాయంలో ప్రస్తుతం కొనసాగుతోంది. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అక్కడ ఉన్న ప్రవాస భారతీయుల భద్రత, రక్షణ వారిని తిరిగి స్వదేశానికి తీసుకువచ్చే అంశాలపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులు ఈ కమిటీకి వివరాలను అందిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశి థరూర్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తుండగా, సెక్రటరీ (వెస్ట్) సిబి జార్జ్ నేతృత్వంలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బృందం ఈ సమావేశంలో పాల్గొంటోంది.

**NSD**

--------------------------------

**BJP-CONGRESS**

యూఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలీజియస్ ఫ్రీడమ్ (USCIRF) విడుదల చేసిన తాజా వార్షిక నివేదికకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తోందని ఆరోపిస్తూ బీజేపీ ఈరోజు రాహుల్ గాంధీపై విమర్శలు చేసింది. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.... రాహుల్ గాంధీ ఉద్దేశపూర్వకంగానే భారతదేశాన్ని వ్యతిరేకిస్తున్నారని ఆయనకు భారత్ వ్యతిరేక మనస్తత్వం ఉందని ఆరోపించారు. నివేదికను ఉటంకిస్తూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్‌ను ప్రస్తావిస్తూ, ఆ నివేదికను రాహుల్ గాంధీ సమర్థించడం ఆందోళనకరమని గౌరవ్ భాటియా అన్నారు.

**NSD**

--------------------------------

**IRAN'S GAS FIELD ATTACKED**

ఇరాన్‌కు చెందిన ప్రధాన ఆఫ్‌షోర్ 'సౌత్ పార్స్' గ్యాస్ ఫీల్డ్‌కు అనుబంధంగా ఉన్న వ్యవస్థలపై ఈరోజు దాడి జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. ఇరాన్‌లోని దక్షిణ బుషెహర్ ప్రావిన్స్‌లో ఉన్న అసలుయెలోని మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు ప్రభుత్వ టెలివిజన్ ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపాయి. సౌత్ పార్స్ ప్రపంచంలోనే అతిపెద్ద సహజ వాయువు క్షేత్రం, ఇక్కడ ఖతార్ ఇరాన్ రెండూ తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.

**NSD**

--------------------------------

**BADMINTON-ORLEANS MASTERS UPDATE-1**

ఓర్లీన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్‌లో మన దేశానికి ఆయుష్ శెట్టి ప్రిక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఫ్రాన్స్‌లో ఈ సాయంత్రం జరిగిన రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో ఆయుష్ మన దేశానికే చెందిన కిరణ్ జార్జ్‌ను ఓడించారు. అంతకుముందు జరిగిన మరో రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో కిడాంబి శ్రీకాంత్ డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జోహన్నెసెన్ చేతిలో 12-21, 10-21 తేడాతో ఓటమి పాలయ్యారు. మహిళల సింగిల్స్‌లో అన్మోల్ ఖర్బ్ కూడా రౌండ్ ఆఫ్ 16కు దూసుకెళ్లారు.

**NSD**

------------------------------

**EVE. RAJYA SABHA – FAREWELL**

Rajya Sabha today bid farewell to 59 members from 20 states including 9 women members. Speaking during the farewell, Prime Minister Narendra Modi said that their contribution to parliamentary democracy will always be remembered. He said that in politics there is never a full stop, as their experience and contribution to the nation will always remain relevant and valuable. He said the retiring members have made immense contributions to the House. PM Modi said this is an occasion that every two years immerses the Members in emotional moments in this House. He said when such an occasion comes, the respect is expressed towards the colleagues who are moving forward for a special purpose. Prime Minister Narendra Modi said that everyone in the House has made significant contributions to the many issues discussed in the House. He said there are also some bitter and sweet experiences but, when such an occasion arises, it is natural that members rise above party lines and a common sentiment emerges among all. Prime Minister Modi said this House, in itself, is an open university and it provides an opportunity to become enriched with the many finer aspects of national life. **(S/B-PM MODI)** Mentioning Deputy chairman Harivansh who is also retiring Mr Modi said he had the opportunity to discharge his responsibilities in this House for a long time. The Prime Minister said Mr Harivansh has always tried to win the confidence of everyone while conducting the proceedings of the House. Prime Minister Modi also mentioned H.D. Deve Gowda, Mallikarjun Kharge, and Sharad Pawar and their valuable contributions to the House. He said these are senior leaders who have spent more than half of their lives in parliamentary functioning. He further added that new members of Parliament should learn from them how to come to the House with dedication, contribute as much as possible, and remain fully committed to the responsibilities given by the society. **(S/B-PM MODI)** Earlier, addressing the House, the Chairman of the House C. P. Radhakrishnan said the retirement of one-third of Rajya Sabha members every two years reflects the constitutional design of the Council of States, which allows experienced lawmakers to make way for new members while preserving institutional stability. He said the system ensures continuity in the functioning of the House and at the same time

creates space for fresh voices to enrich parliamentary debates with new ideas. The Chairman said the retirement of members should not be seen as an end, but as the beginning of new responsibilities and public roles. **(S/B- CP RADHAKRISHNAN)** He noted that while new members will carry forward the legacy of the House with renewed energy and commitment, the experience and wisdom of outgoing members will continue to guide future generations of parliamentarians. Making the remarks on the bid farewell to retiring MPs in the Rajya Sabha, Leader of Opposition and Congress MP Mallikarjun Kharge said those in politics, public life, neither get tired nor retire for the passion to serve the country. Mr Kharge said that he always tries to attend all the proceedings of the House to gain the knowledge from the other members **(S/B- KHARGE) In his address, Deputy Chairman Harivansh called for consensus on national issues, stating, the nation comes first, followed by political parties. He acknowledged the collective efforts that contribute to the functioning of Parliament and appreciated the cooperation he received across party lines.** During their address MPs urged the government to increase the working hours of the Parliament to increase its effectiveness and focus on the issues of the common man. They have also submitted demands for a stronger attendance in the Parliament. YSRCP MP Ayodhya Rami Reddy Alla submitted to the Chair that Parliament must hold frequent sessions to discuss issues to increase its effectiveness. He also urged the Chair to look into the low attendance issues in the House. Trinamool Congress leader Derek O'Brien retiring members were moving on to new roles to continue their public life. Mr Brien noted that many of the retiring MPs had the rare distinction of serving under three Rajya Sabha chairman , M Venkaiah Naidu, Jagdeep Dhankhar and the incumbent CP Radhakrishnan , during their six-year tenure. He also highlighted the contributions of younger parliamentarians and said the House reflected a blend of experience and youth. DMK’s Tiruchi Siva described the moment as not the end of the road but only the bend of the road and exuded confidence that retiring members would continue contributing to public life. He said parting was inevitable but difficult, as he recalled long associations with colleagues cutting across party lines. Aam Aadmi Party leader Sanjay Singh said farewell moments were painful and emotional. Recalling close personal bonds formed in parliamentary committees, he urged the Chair to allow former members access to the inner lobby of the Rajya Sabha as earlier. BJD member

Sasmit Patra said such occasions underscored that beyond political differences; members are united by a shared commitment to public service. **After the farewell, the House was adjourned till Monday 11 AM.**

**CABINET-BRIEFING**: Union Cabinet approved Bharat Audyogik Vikas

Yojna (BHAVYA) to develop 100 plug-and-play industrial parks with an allocation of 33 thousand 660 crore rupees. Briefing media in New Delhi after the cabinet meeting, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the Scheme aims to develop world-class industrial infrastructure, unlocking manufacturing potential and driving the country's growth story. He said that Industrial parks of 100 to 1000 acres will be developed with support of up to one crore rupees per acre. **BYTE- ASHWINI VAISHNAW** In a significant step towards strengthening farmer welfare and advancing the vision of Aatmanirbhar Bharat, the Cabinet approved MSP funding of over 1,718 crore rupees to the Cotton Corporation of India for the cotton season 2023-24. The Minister said that this funding aims to provide direct price support to cotton farmers across the country. Mr Vaishnaw said the MSP operations are undertaken to safeguard the interests of cotton farmers, particularly during periods when market prices fall below the MSP. **BYTE- ASHWINI VAISHNAW**
Cabinet also approved the Small Hydro Power Development Scheme for the period of 2026-27 to 2030-31 with an outlay of more than two thousand 584 crore for the installation of Small Hydro Power (SHP) Projects of an approximate capacity of 1500 MW. Mr Vaishnaw said that the scheme will also incentivise the states to prepare the detailed project report for about 200 projects to create a pipeline of small hydro projects in future. **BYTE- ASHWINI VAISHNAW**

**EVE LS - DEMAND OF GRANT AGRICULTURE**: Union Minister for

Agriculture and Farmers Welfare Shivraj Singh Chouhan has said that the government is moving forward with the objectives of ensuring food security, increasing farmers' income, and providing nutritious food to the people. The Minister was replying to the discussion in the Lok Sabha on the Demands for Grants under the control of the Ministry of Agriculture and Farmers Welfare for 2026- 27. He said, in 2013-14, the agriculture budget

was only 21 thousand 933 crore rupees, which has now increased to more than one lakh 30 thousand crore rrupees. Mr Chouhan said that under the leadership of Prime Minister Narendra Modi, the government has been continuously working to increase agricultural production. He said, at present, there is record production in both food grains and horticulture. He informed the House that as compared to 265 million tonnes foodgrains production in 2014-15, the production has risen to 357 million tonnes. Similarly, in the horticulture sector, production has increased from 277 million tonnes to 370 million tonnes. Besides, record production has also been witnessed in the production of paddy, wheat, maize, groundnut, and soybean.

Mr. Chouhan said that India has surpassed China in rice production and has become number one country in the world in terms of rice production. Mr Chouhan said that efforts have been made to reduce production costs to ensure farmers get the remunerative price for their produce. Talking about PM-Kisan, the Minister said that under the PM-Kisan Samman Nidhi scheme, four lakh 27 thousand crore rupees has been transferred directly into farmers' accounts in 22 installments. This scheme has brought significant changes in the lives of small and marginal farmers. On fertilizers, the Agriculture Minister said, additionally, the government has continuously increased fertilizer subsidies. He said, in the interest of farmers, the prices of Urea and DAP have been kept stable and today, a bag of urea is available at 266 rupees. He informed that the Fertilizer subsidy, which was only 18 thousand 460 crore rupees during 2005-06, has now increased to more than 1.77 lakh crore rupees. He informed that in 2014, the agricultural credit was 7.30 lakh crore rupees, which has now increased to 28 lakh crore through institutional loans. He said the government has made several important reforms in the Kisan Credit Card (KCC), extending its benefits not only to farming but also to the animal husbandry, dairy, and fisheries sector.

On MSP, Mr Chouhan said that the UPA government had not provided a Minimum Support Price (MSP) at 50 percent above the cost of production to farmers. He said, in 2019, it was the Narendra Modi government which decided that MSP would be decided by adding a 50 percent profit margin over the cost.

Comparing about procurement of foodgrains, Mr Chouhan said that during the UPA rule only 45 crore metric tonnes of paddy were procured, whereas the NDA government procured more than 84 crore metric tonnes.

During the UPA period, the procurement of pulses was only 6 lakh metric tonnes, whereas it reached around two crore metric tonnes during the Modi government .

**PARL- EXTERNAL AFFAIRS MEETING**: The meeting of the Parliamentary Standing Committee on External Affairs is underway at Parliament House Annexe. The Committee is being briefed by the representatives of the Ministry of External Affairs on the safety, security and repatriation of the Indian Diaspora during the ongoing conflict in West Asia. Senior Congress MP Shashi Tharoor is the Chairman of the Committee. The Ministry of External Affairs team is being led by Secretary (West) Sibi George.

**BJP-CONGRESS**: BJP today criticised Congress leader Rahul Gandhi for the party's alleged support of the US Commission on International Religious Freedom's (USCIRF) latest annual report. Address*ing a press conference in New Delhi, BJP Spkesperson Gaurav Bhatia accused that Mr Gandhi intentionally oppose India and has an anti-Indian mentality. Referring to the Congres's recent post on social media citing the report, Mr Bhatia questioned Mr Gandhi for his alleged endorsement of the report and called it concerning. Dismissing the USCIRF report's authority, BJP Spokesperson urged congress leader to not support such claims.

**REV. BADMINTON-ORLEANS MASTERS UPDATE**:

In Orleans Masters Badminton, Ayush Shetty has advanced to the Round of 16 in Men's Singles. Ayush defeated compatriot **Kiran George** in a Round of 32 match at Palais des Sports in France this evening. Earlier, in another Round of 32 match, Kidambi Srikanth lost to Denmark's Magnus Johannesen 12-21, 10-21.

In Women's Singles, Anmol Kharb has also progressed to the Round of 16 in Women's Singles. Anmol defeated Neslihan Arın of Turkiye 21-12, 21-16 in Round of 32 match. Another Round of 32 match is underway between Tanvi Sharma and Thai player Supanida Katethong.

Aakarshi Kashyap will take on Yeo Jia Min of Singapore while Malvika Bansod will face S.Y. Sung of Chinese Taipei in Round of 32 matches this evening.

In Men’s doubles, India's Arjun Madathil Ramachandran and Hariharan Amsakarunan have also progressed to Round of 16.

**IRAN'S GAS FIELD ATTACKED**

Iranian state media reported that facilities linked to the country’s major offshore South Pars gas field came under attack today. Both state television and State news agency said the strike targeted facilities at Asaluyeh, located in Iran’s southern Bushehr province, though no further details were immediately provided. South Pars is the world largest natural gas field, with both Qatar and Iran operating facilities on it. It remains unclear whether Israel or the United States had carried out the latest strike. However, U.S. has been operating primarily in southern Iran. The United States previously attacked Iran's main oil terminal Kharg Island in the Persian Gulf.<><><>